శ్రీ మత్సర్వకామదా శతకము

13228

శ్రీ

శ్రీమత్సర్వకామదా శతకము.

ఇది

పాటూరి శాంతయ్యగారి పొందుపఱిచె, దామెర భాస్కర

గంగాధర లక్ష్మీనారాయణం గారిచే ముద్రింపించి

ముద్రమండలో ప్రచురింపఁబడినది.

Printed by

P. Brahmananda Rao, at the Sujanaranjani

Printing Works; Cocanada.

1912

శ్రీరస్తు.

శుభమస్తు. అవిఘ్నమస్తు.

శ్రీహయగ్రీవాయనమః

శ్రీ మత్సర్వకామదాశతకము.

శ్రీనిలయంబులై నిఖిల • సేవ్యములై తగునీపదాబ్జముల్
మానితమౌ భవన్మహిమ • మంజులతావక సత్కథాళియుఁ
దీనిఖిలాత్ములందలఁచి • దివ్యమునీంద్రులు నై దనర్చుచోఁ
నానిను సంస్మరించిన స • ఘాళుల బాపవె సర్వకామదా. 1

అంబుజసంభవాద్య మరు • లాశ్రితులై నిజభక్తియుక్తులై
యంబ భవత్పదాబ్జముల • నబ్జసుమాదులఁ బూజసల్పి ని
త్యంబుఁ గృపారసోదయస • మంచిత యుష్మదపాంగదృష్టిని
త్యంబును నోలలాడుదుర • నంతసుఖాంబుధి సర్వకామదా. 2

శ్రీనికగౌతమాదిముని • పుంగవులంచిత హర్షచిత్తులై
పావగు నీకథావళులఁ • జాలవినమ్రులునై పఠింపుచోఁ
గానలనై ప్రవారివెసఁ • గావవె సత్కరుణారసంబుతోఁ
నానిను సంస్మరించెదన • ఘాళులఁ బాపవె సర్వకామదా. 3

మానిత కర్మభూమిఁ దగ • మానవ జన్మము పొంది భక్తితోఁ
నేనరు డెవఁ డైహికమె • మోక్షఫలంబనుచు వేదశాస్త్రముల్

మానిత మూర్తులౌ ద్విజులు ♦ మాధవుఁడాదిగఁ గల్గుదేవతల్
పూనికనీపదాబ్జముల ♦ పోఁడిమినెంచి నుతించి భక్తులై
శ్రీనిధులై చిరాయువుల ♦ శేముషి జెందిరిగాదె సంపదల్
గాననినుం భజించెదను ♦ కల్మషహారిణి సర్వకామదా.

ఘోరములైన దుర్విషయ ♦ కోటినడంచుచుఁ గూర్మిభావముల్
చేరువఁజేరనీక మముఁ ♦ జేరువనిల్పుచుఁగల్మిలిచ్చుచున్
సారకటాక్ష వీక్షణలఁ ♦ జాలఁగృపారస వృత్తిఁగాంచుచున్
నేరములన్ క్షమించి తగ ♦ నేర్పునఁగాచెడి సర్వకామదా.

పున్నమనాఁటి చందురుని ♦ పోఁడిమినెంతయుఁ దూల్చుమోముతో
దిన్నని సుస్వరంబుగల ♦ తీపులుగుల్కెడివాగ్విభూతితోఁ
గన్నుల కజ్జలస్ఫురిత ♦ కాంతుల కల్వల నోసరింపఁగాఁ
జెన్నగు నీదురూపమును ♦ చేర్చెద నెమ్మది సర్వకామదా.

వన్నెలుగుల్కు నప్పసిఁడి ♦ వన్నెలనైన హసించుమేనితోఁ
దిన్ననియూరు కటీరమున ♦ దీప్తినహించిన యట్టిచేలతోఁ
గన్నులకద్భుత స్ఫురణఁ ♦ గల్గఁగఁ జేయువిచిత్రలీలతో
వెన్నెలరీతిహాసరుచి ♦ వేగమె రాఁగదె సర్వకామదా.

ఏనరుఁడైన నీకరుణ ♦ నేగదయొందును సౌఖ్యసారముల్
దానిలజెందియుండుటలు ♦ దైత్యవిమర్దని భద్రకాళిస
న్మాన్యవనాథ బహు ♦ మానవితా సవిభాసమానసన్
బూనిక వందనాదులను ♦ పూజలొనర్తుము సర్వకామదా.

గానకళావినోదినియ ♦ ఖండదపఃపరిపాక విస్ఫుర

వేదవిధిజ్ఞులౌ కవులు ♦ విశ్రుతధర్మసమేధితాత్ములై
మేదిని నీమహత్త్వమును ♦ మేయమటంచు నెఱింగి నమ్రులై
శ్రీదభవత్పదంబులకు ♦ సేవకులై క్షితిభక్తియుక్తులై
వేదముల్లనై విమల ♦ వేషములందిరి సర్వకామదా. 11
కోవిదులెన్న నీదుపద ♦ కోమలతామరసద్వయంబు నే
భావమునందు నిల్పికడు ♦ భక్తిసపర్యల నాచరింపుచుం
గావరమెల్లఁ బోవిడిచి ♦ కావ్యకళావిభవంబుఁ గాంచినీ
సేవలొనర్చుచుండెదము ♦ చేరువనిల్వవె సర్వకామదా. 12
నీకథలంబఠించెదము ♦ నిద్విజగోష్ఠియు నీదుసేవయున్
నీకమలామలాంఘ్రియుగ ♦ నిశ్చితభావము సుప్రభావమున్
జేకొనియున్న మమ్ముఁదగఁ ♦ జేకొని లోకములెల్ల మెచ్చఁగా
నీకరుణాకటాక్షముల ♦ నీడల నిల్పవె సర్వకామదా. 13
ప్రక్కను భారతీసతియుఁ ♦ బ్రాంతమునందరవింద హస్తయుం
దక్కఁగలట్టి దిక్పతుల ♦ తన్వులుఁ జారణ సిద్ధసాధ్వులున్
రక్కసికొమ్మలున్ మనుజ ♦ రామలు నిశ్చలభక్తియుక్తితో
నెక్కుడు సేవఁజేయఁగను ♦ నెంతయునొప్పెడి సర్వకామదా. 14
చక్కనితల్లి నీదువిల ♦ సత్తనుయష్టిని గాంచినంత నే
చిక్కనితాల్మిఁబోవిడిచి ♦ చిక్కఁడె శంకరునంతవాఁడిఁ కం
బెక్కులుమాటలేలమును ♦ పెండిలివేళ భ్రమించె బ్రహ్మయున్
జక్కెరవింటివాఁడడఁగి ♦ నాఁటనుగోలె ననంగుఁడయ్యెనీ
యెక్కుడు లీలలిట్టివన ♦ నెవ్వఁడు నేర్చెడి సర్వకామదా. 15
కాంచనగర్భదత్తఘన ♦ కాంచనదివ్య సుమప్రకాండసన
త్కాంచనరత్న సంఘటిత ♦ కాంతివిభూషణభూషితాంగి త్రి

సంతతదానశౌండతయు ♦ సాధువిచక్షణతా విభూతియున్
గింతునిఁ గన్నవానిపద ♦ కంజసమర్చనముం సురాపగా
ప్రాంతనివాసముం సుజన ♦ పండితపాలకతా విలాసమున్
సంతతియుం స్వసత్కృతియు ♦ సర్వముసీఁగదె సర్వకామదా. 17

వేదములుం సుపర్వులును ♦ విప్రులు విశ్రుతధర్మరాజియున్
శ్రీదములైన కాలములు ♦ క్షేత్రములుం మునులుం బవిత్రతల్
వేదశిరోనికాయమును ♦ వేదవిదజ్ఞులుఁ బండితోత్తముల్
మేదినిఁ గల్గు సర్వమును ♦ మేరలునీయవి సర్వకామదా. 18

కౌతుకమొంది నెమ్మనము ♦ కన్నులఁ జూడఁగఁ గోరునీ గడుం
జేతులు పూజనాదులను ♦ చేయఁ దలంచును అంఘ్రులట్లనే
మాతభవస్త్రహో గృహము ♦ మాటికిమాటికి ద్రొక్కఁగాంచెడిం
జేతనతావిభూతి విల ♦ సిల్లెడు నీకృపసర్వకామదా. 19

ఆదిమవాక్యవాక్యనిను ♦ నాగమముల్ వినుతింప లేనిచో
మేదిని మానవాధముఁడు ♦ మేకొనివర్ణన సేయుటెట్లునీ
వాదరణంబు పేర్మినిను ♦ అంతటిభాగ్యము గల్గియుండినన్
మోదముతో నుతించెదను ♦ మోడ్పులొసంగుచు సర్వకామదా. 20

శారద పూర్ణమావిధుని ♦ చారు కళారతినవ్వుమోముసం
జారుతరప్రహాసరుచి ♦ చంద్రికచంద్రిక నేవగింపఁగా
సారసగర్వ నిర్హరణ ♦ సారసమగ్ర సుకైరవోత్కర
స్ఫారవిలోచనప్రభలు ♦ సాఁగఁగ రాఁగదెసర్వకామదా 21

ధారణఁజేసి నిన్నదను ♦ దారసుధారస ధారలొల్క సం
తారణ హేతుమంత్రములఁ ♦ దత్పరతం బఠియింపుచుండగ

కామితవస్తుసంతతులఁ ♦ గల్పనసేయుచు భక్తకోటికిం
బ్రేమనొసంగుచుండెదవు ♦ పేర్కొనఁగల్గిన వానినెల్లెడం
గామితకామదస్ఫురణ ♦ గల్గుటఁగాదె కవీంద్రులెంచి నీ
నామమకల్పితంబని ఘ ♦ నంబుగ నెంతురు సర్వకామదా 23

తారలనిగ్రహించుచును ♦ దారములై గ్రహపాళిమించికిం
బారముమీఱ మీఁటుచును ♦ భర్గశిరస్తట చంద్రసత్కళా
సారములానుచుం జగతిఁ ♦ జాలఁబ్రసిద్ధములౌ భవత్పదాం
భోరుహ సన్నఖాగ్రముల ♦ పోల్కి నుతించెద సర్వకామదా 24

సారససారసౌరభసు ♦ సారసరాగ సమంచితంబులై
సారసవైరి సత్కళలఁ ♦ జాలఁబ్రసిద్ధములై ప్రసిద్ధలా
ఝారససార సంభరణ ♦ సంపదవాలెము నేలఁజాలునీ
సారవరాంగనార్చితల ♦ సచ్చరణంబులు సర్వకామదా 25

కచ్ఛపరాజలీలఁగి ♦ కమ్రవిలాసముఁ గాంచికాంతిమ
త్స్వచ్ఛసువర్ణహీరమణి ♦ సంభృతహంసయుగ స్వరాఢ్యమై
గుచ్ఛవికారకింకిణుల ♦ గోష్ఠినెసంగెడి పావడంబులన్
స్వచ్ఛతనొప్పు నీప్రపద ♦ మావలయంబుల సర్వకామదా 26

నీరచరత్వమందియుట ♦ నీరసభావమునొందనేల యం
చారసి చంద్రశేఖరుని ♦ నాత్మఁదలంచి తపంబొనర్చియా
వారిచరత్వముం విడిచి ♦ వచ్చి ధరిత్రిని శింశుమారముల్
నీరమణీయ జంఘలన ♦ నీటుగ నొప్పవె సర్వకామదా. 27

క్షీరమహాంబురాశి క్రియఁ ♦ జెల్వగుఝామ మయాంబరద్యుతుల్
సారెకుసారెకుం దొడరి ♦ జాలుకొనంగ ననేకభంగులం
జారుతరంబులౌచుఁ గిరి ♦ సత్కరకాండములో యనంగి

శ్రీవరవర్ణవిస్ఫురణఁ ♦ జెందుచుఁ జక్రముఁ గేలిసేయుచున్
భూవలయంబుకంటె సుర ♦ పొన్నలకొ్రస్సనకంటె నెక్కుడై
భావజసాయక ప్రథమ ♦ భావననొప్పెడు నీదునాభిసం
భావనఁ జేతునెమ్మదిని ♦ ప్రస్ఫుటభక్తిని సర్వకామదా. 29

మానుగ గాత్రమీమహిత ♦ మంజులసైకత భావమూనుటం
జానుగఁ గాహళద్వితయ ♦ సౌష్ఠవమెల్లను నాఁచికొంత శ్రీ
మానవనాథశయ్యలను ♦ మాన్కొనలేక మడంగెఁ డెక్కెముల్
మానితమూభసజ్జఘన ♦ మండలికోడియె సర్వకామదా. 30

ధారుణియబ్ధిమేఖల య ♦ థార్థముగానగుఁ గాకనీమృదు
స్ఫారకటీరదేశమనఁ ♦ జాలవిపర్యయమందుఁ గల్గెడిన్
శ్రీరుచిరత్నకాంచన వి ♦ శేష వినిర్మితనవ్యమేఖలా
ధారిణియై మహాధరణి ♦ ధాత్రిగ నేలుట సర్వకామదా. 31

వ్యోమమరూపశబ్ద గుణ ♦ ముజ్జ్వలముల్ త్రిసరేణువుల్ దివిన్
ఈమహిస్థూల సూక్ష్మములు ♦ నెందును లేవుపమింపఁ బాత్రముల్
నీమహనీయ మధ్యమము ♦ నీటుగ వర్ణనఁ జేతునన్నచో
క్షామమొకండు గల్గుటను ♦ సాధితమయ్యెను సర్వకామదా. 32

హేమనగంబు శంభుగిరి ♦ యెక్కుడు సర్వనగాళిలోననం
నామునుకీర్తిఁ గాంచుమన ♦ గౌరవలక్ష్మికి హానిగల్గఁగా
నీమెయిదేవతావసుల ♦ నెక్కుడుచేవ భరింపనేలయం
చామెయితోడ నీస్తనయు ♦ గాకృతిఁదాలిచె సర్వకామదా. 33

బాహుమృణాళయుగ్మకము ♦ బానటగల్గుటఁ బాణిపద్మముల్
లోహితవృత్తినుంటఁగని ♦ లోహితవృత్తిని గాంచికక్షముల్

ఇంచులమించు నంచులను ♦ నేలఁగఁజాలు పసిండిజాళువా
యంచులపై తినీ రయిక ♦ కందమొసంగుచు నంగదోర్ధ్వదే
శాంచితమౌ భుజాంతరమె ♦ నందునటించెడు పైఁటచేలదాఁ
బంచశరధ్వజాంశుకవి ♦ భన్నిరసించును సర్వకామదా. 35

మానితమౌ వళిత్రియన ♦ మంచిత లక్ష్మినొసంగుచుండఁగా
గానరసంబు పేర్మిఁగని ♦ గారవలక్ష్మిరి గాంచుచుంగడున్
వైణికనిస్వనంబువిను ♦ వాంఛయునైన జనింపనీకయో
దానిరవొందు నీగళము ♦ దా శుభాకృతి సర్వకామదా. 36

మానసము రెండుపక్షముల ♦ మధ్యమసీమ నెసంగువాసర
మేర్సమదంబు నాకసుచు ♦ నెంతయు నింగినినిక్కు—చంద్రునిం
దాసునిఁజేయుదానని ♦ తాల్చితిగండ యుగంబు సంపదా
వాసభవస్మృహో మహిమ ♦ వాసికిమీఱఁగ సర్వకామదా. 37

ఔరయిదేమి వింతపది ♦ నాగయలేక విధాతయంధుఁడై
దూరమునందుఁ జంద్రునకుఁ ♦ దోఁచెడిభంగిని జీవకావ్యలం
దారచియించి యల్పులకు ♦ దారపదంబిడి నాఁడటంచునన్
వ్వారల నుల్లసచ్చుబుక ♦ వైఖరినిల్పవె సర్వకామదా. 38

ఆరమణీయ బింబఫల ♦ మర్థరమాన్వితమై ఫలించెడిన్
శ్రీరమణీయ పద్మమణి ♦ శేఖరమాకరినత్వ మందెడిన్
నేరవుసామ్యమొందనన ♦ నింగలయన్యము లెవ్వియుండవౌ
సారమనీదుమోవియనఁ ♦ జాలితినించుక సర్వకామదా. 39

కాంచనపుష్పముౕ నగుచుఁ ♦ గాంతులమించితిల ప్రసూనమున్
వంచనసల్పి యన్యసుమ ♦ వైఖరిమెచ్చని నీదునాసికం

వారిజవాశ్చరంబులను ♦ వర్ణ్యముతా నసితోత్పలంబులన్
వారిజసంభవుండు కొని ♦ వచ్చి రచింపఁడె నీదుచక్షువుల్
వారిజపర్తులత్వమును ♦ వాశ్చరదీర్ఘ విలోలవైఖరుల్
సారమసారక్షైరవసు ♦ సారశుభచ్ఛవి సర్వకామదా. 41

సారసరాగసంపదలఁ ♦ జాలనెసంగు నిగుళ్ళలచ్చికా
ధారములైసదంతములు ♦ దంచిత హీరశలాకలైకదుర్
సారముఁజెంది జాలుకొని ♦ చానుతరాకృతి దాడిమీఫల
స్ఫారకరోరబీజములఁ ♦ జాలహసించెడు సర్వకామదా. 42

శాలసుధాంశమండలము ♦ భంగి రచించెదభ్రూయుగంబునీ
ఫాలరితార్ధచంద్రకని ♦ పద్మభవుండుదలంచి యెందునం
జాలిమిఁగాంచి మన్మథుని ♦ చారుశరాసన చిత్రరేఖలం
దాలిఖియించెసఖీశర ♦ ధారణఁజెందఁగ సర్వకామదా. 43

మాసపమునందునొక్క తిథి ♦ మాత్రమెపూర్ణకళాభిరాముఁడై
దోసములేనిక్రైవడిని ♦ దోఁచుశశాంకుఁడు మత్సరత్వముర్
పీసమునైనఁ జెందఁడని ♦ విశ్రుతపూర్ణకళాభిరామమై
తాసరివేనిరీతిఁదగుఁ ♦ దావక వక్త్రము సర్వకామదా. 44

మానితకర్ణపుష్పయుగ ♦ మధ్యగ రత్నమరీచులుల్ల స
ద్భానుసహస్రభానుల ♦ భంగివెలుంగఁ గపోలకద్వయం
బానునుకాంతిపెంపునను ♦ హర్షమునొంది మెఱుంగుటద్దముల్
మేనులుగాంచనోయనఁగ ♦ మేదినినొప్పెడుసర్వకామదా. 45

శ్రీవరవర్ణయుక్తిఁగని ♦ చెల్వువహించి శుక్తిద్వయంబు నా

తామరసంబు భృంగములఁ ♦ దాల్చిచెలంగుఁ బవళ్ళయందునసం
దామరసారియుంగళలఁ ♦ దాల్చివెలుంగును రాత్రులందు నం
దేమివిలాససంపదల ♦ నేర్పడఁజెందిరటంచు సవ్వచుఁ
నీముఖలక్ష్మి నిత్యరమ ♦ ణీయతనొప్పును సర్వకామదా. 47

పాపటపిండెలుఁ నడిమి ♦ ఫాలతలంబుపమింపఁ జాత్రిపూ
శీ్రపతితోటిదాపి్రణయ ♦ శేముషిఁగల్గు వివాదమక్కజం
బైపతిఁబాసివచ్చితగు ♦ నట్లుగనీతిలకాకృతింగడుఁ
రూపమునొందిడాఁగెనన ♦ రూఢిఁదనర్చెడు సర్వకామదా. 48

పాపటవీథిదాగగన ♦ భాగమనందగి సూర్యచంద్రులఁ
నేపరివారయుక్తముగ ♦ వేడ్కధరింపదె రాహుకేతులఁ
నీపటువేణికాభరము ♦ నీలగుచల్వమెఱుంగు చేలగా
బాపురెపూనవేయతుల ♦ వైభవమొప్పఁగ సర్వకామదా. 49

ఆనినునంతరంగబహి ♦ రంగములందునమేయధాతుర
త్నానుగజాపరూపమయ ♦ తాతివిలాసి వితర్దికోపరి
స్థానవిరాజమానపిల ♦ సన్మణిజాల విభాసమాన సిం
హాసనహేమపీఠమున ♦ హాయిగనిల్పెదసర్వకామదా. 50

చేరువఁజేరియాకలిమి ♦ చేడియమాణిక్యజాలనల్లకీ
హారవిరాజమానవర ♦ హాటకదండవిశుద్ధరత్నసం
స్ఫారవినిర్మలాంబరవి ♦ సర్పితకాంతులు దిఙ్ముఖంబులం
బూరణసేయుఛత్రమును ♦ పూనికఁబెట్టదె సర్వకామదా. 51

భారతియుం రతీసతియు ♦ భాసురభంగిని పార్శ్వభూములం
జేరువనిల్చినిల్కడలఁ ♦ జెందిభజింపరె చామరంబులిం
పారధరించి హాసగత ♦ హారిసుకంకణఝుంకృతి...

సారవిలాసనసంపదలఁ ♦ జాలఁదనర్చెడి దిక్పతిప్రియా
చారుకరాంబుజాతగత ♦ శారదసారససారపూజలం
జారుతరంబులౌచుదివి ♦ జద్విజపాళి సమర్చితంబులై
ధారుణినొప్పు నీదుపద ♦ తామరసంబులు సర్వకామదా. 5

సౌరవధూవినీతపటు ♦ సౌరభపుష్ప సహస్రమంజరీ
పారసమగ్రగంధములఁ ♦ జాలఁదనర్చెడు జాహ్నవీలస
ద్వారిసువర్ణకుంభముల ♦ వాసవముఖ్యసుపర్వ భామినుల్
దేరనిమజ్జనక్రియలఁ ♦ దేలుచునుండెడి సర్వకామదా. 6

శ్రీహరిపద్మగర్భుఁడుశ ♦ చీపతియాదిగ సర్వదేవతా
వ్యూహమునసర్వతావసన ♦ ముత్కరముంగొలువుండి సంతతో
త్సాహముతోడనాధసహి ♦ తంబుగనుండభజించునిన్ను నా
వాహనమాచరింతుదృఢ ♦ భక్తియొసంగఁగ సర్వకామదా.

మానితగంగతోయములు ♦ మాధవముఖ్యులు స్వర్ణపాత్రలం
బూనివహింపదిక్పతులు ♦ పుణ్యసుగంధసుమస్రగాదులం
దేనుతభక్తితోశతధృ ♦ తిప్రముఖామరకోటి నిచ్చలుం
బూనికనర్ఘ్యపాద్యముల ♦ పూజలొనర్చెడి సర్వకామదా.

సోముఁడు వస్త్రయుగ్మకము ♦ సొంపుగ నర్పణమాచరింపఁగా
నీమమెలర్పఁదృష్టృజుఁడు ♦ నిర్మలరత్న సహస్రసంతతిం
దామహనీయధాతుకలి ♦ తంబగుస్వర్ణ విభూషణావళుల్
వేమఱుభక్తిచేనొసఁగ ♦ వేడ్కధరించెదు సర్వకామదా.

రంభయుమేనకావనిత ♦ రాజితభక్తిరసప్రపూర్ణలై

లాలితదివ్యనామశత ♦ లక్షసహస్రములుచ్చరించుచుం
జాలముదంబుతోడముని ♦ జాలమొసంగు సుమప్రకాండముల్
లీలనొసంగుపుష్పగిరి ♦ లీలధరించుభక్తపదాబ్జముల్
గ్రాలుమానసతీమణికిఁ ♦ గాపురమైగద సర్వకామదా. 59

పూనికగంధకాష్ఠముల ♦ పొల్పమునాశ్వినులాదరంబునం
గానుకగానొసంగఁగడు ♦ గౌరవమొప్పఁగఁదానిభక్తిచే
నూనిసువర్ణపాత్రికల ♦ నొప్పఁగనిల్పి యనేకభంగులన్
శ్రీనిధులిచ్చుధూపముల ♦ చేనుతిఁజెందిన సర్వకామదా. 60

హాటకపుత్రికాతతుల ♦ యంజలులందు ఘృతాకవర్తులన్
స్ఫాటికపాత్రలందుఘన ♦ సారశలాకలనుంచి భక్తితోఁ
బాటలగంధులింపెసఁగఁ ♦ బాడుచుగీతములంగడంకతో
నూటిగనిచ్చునారతుల ♦ సొంపువహించెదు సర్వకామదా. 61

ఆనుతమాపయోనిచయ ♦ మాచమనంబొసరించి యెంతయుం
బూనికఁబక్వపర్ణములు ♦ పూగఫలంబులుజాజికాయలున్
జానగుసచ్చకప్పురము ♦ చారులవంగము లేలకుల్ ధరా
జానులొసంగవీడెములఁ ♦ జాలగ్రసించెదు సర్వకామదా. 62

లడ్డుమితాయుకోవచుమి ♦ లాబియుదోసెలుమించునానవా
లిడ్డెనలట్టులప్పములు ♦ నింపగుబూరెలు గారెలాజ్యముల్
వడ్డనజేసి స్వర్ణమయ ♦ వర్తులపాత్రలుదేరవేడ్క సా
పడ్డశుభాంగినిన్గొలుతు ♦ భద్రమొసంగుము సర్వకామదా. 63

సంపెఁగపుష్పముల్ సరసి ♦ జంబులుసత్సుమ జాతులెంతయో
నింపుఘటిల్లుగంధముల ♦ నెంతయునొప్పు సువర్ణపాత్రలం

మామకజన్మజన్మకృత ♦ మాద్యదఘావళిఁ బాయఁ జేయుచున్
నీమహితాలయప్రకట ♦ నిర్మలమంటపరత్నవేదికా
సీమమునందునన్ నియత ♦ చిత్తుఁడనై లసమాన భక్తితో
నేమముసంస్మరించెదను ♦ ప్రేమను బ్రోవుము సర్వకామదా. 65

ఆరయలోకజాతముల ♦ నాదరణంబున నాచరింపుచున్
భూరమణీశిరోమణిక ♦ పూర్వవిలాసము సంఘటించుచున్
నేరుపు పెంపునన్ నిఖిల ♦ నిర్జరమానవకోటినేలుచున్
ధారుణిఁ దుల్యవర్తనముఁ ♦ దాల్చి వెలింగెడి సర్వకామదా. 66

కొందఱు బ్రహ్మచర్యమునఁ ♦ గొందఱు సద్గృహమేధిలీలలం
గొందఱు యోగమార్గములఁ ♦ గొందఱు సజ్జనానుషక్తి చే
పొందగుభక్తి సల్పఁగను ♦ దారత నందఱ నిన్నిమూర్తులం
బొందుగు నిల్పఁజాలితివి ♦ పూర్ణవిధిజ్ఞత సర్వకామదా. 67

కన్నులనిన్నుఁజూచుచున ♦ ఖండవిలాసతఁ బేర్చియున్నని
న్నెన్నిక సేయుచుండజతురు ♦ లేక్కఁ దలఁగొల్చెడినీపదాబ్జముల్
గ్రన్ననఁగాంచుచున్ శిశుర ♦ గిణ్యసుమప్రగమేయగంధ సం
పన్నతఁదేలుచున్ సఫల ♦ భావముఁగాంచెన సర్వకామదా. 68

అచ్ఛములైన పుష్పముల ♦ నల్లినగుచ్ఛములాదరంబుతో
నిచ్ఛకుమీఱుతావులను ♦ నెంతయుఁజిప్పిలఁబాఱఁజిమ్ముచున్
స్వచ్ఛపతివ్రతామణులు ♦ సల్పుచునుండెడి సాధుపూజలన్
స్వేచ్ఛఁజరించుతల్లినను ♦ నేలుకృపామతి సర్వకామదా. 69

ఈగతినున్ననీమహిమ ♦ నెందుశుభప్రదమెట్టివారికిన్
నీగుణలక్ష్మిసంపదల ♦ నింపఁగఁజాలు ధరిత్రినెందునన్

ఉన్నతిభూరిదక్షిణల ♦ నొప్పగనిచ్చియనేకయజ్ఞముల్
పన్నుగఁజేసిభద్రములఁ ♦ బాయకనొందుచుజన్మకోటులన్
నిన్నదనెంచినీచదశ ♦ నీటుగఁబోవిడనాడిభక్తులై
క్రన్ననసౌఖ్యసారములఁ ♦ గైకొనియుండరె సర్వకామదా. 71

ఊహమహాత్ములెంచినిను ♦ నొప్పగసత్సలాచరింపుచో
నీహాలనెల్లఁగల్పిమది ♦ నెప్పుడునిన్దలపోసినమ్రులై
మోహములేనిసద్వసతి ♦ మోదమునొందుచుబుణ్యశీలురై
దేహముభౌతికంబనెడి ♦ తెల్వినిగాంచరె సర్వకామదా. 72

ఋత్వయనాదికాలమును ♦ ఋగ్యజురాదికవేదబృందముం
దత్త్వముధర్మశాస్త్రమును ♦ దారములైనపురాణసంహితల్
సత్త్వముమున్నగాఁగలిగి ♦ చాలనెసంగుగుణప్రకాండముం
దత్త్వముపేర్మినెంచగను ♦ తానకమూర్తియె సర్వకామదా. 73

కూర్తులుసాధుసజ్జనుల ♦ గోష్ఠినిగ్రాహ్యముమానునట్లు సం
సారులునీదుచాయనెర ♦ సచ్చరణాబ్జములన్ భజించి ని
స్సారములైనలోకముల ♦ జాపలఁబోకయె స్వేంద్రియంబులం
జేరుననెమ్మనమ్మునకుఁ ♦ జేరఁగనీయరు సర్వకామదా. 74

ఎంతటిభాగ్యవంతులును ♦ నేర్పడనీపదపద్మచింతనన్
సంతతభోగిభాగ్యముల ♦ సాఁగుచుఁజాలసుఖాళిఁజెందుచున్
వింతలఁజూడఁబోకయెద ♦ విశ్వమశాశ్వతికంబటంచు నా
ద్యంతములేదునీప్రకృతి ♦ నారయుచుందురుసర్వకామదా. 75

ఏజనులైనసాంఖ్యగతి ♦ నింద్రియతంద్రులఁబాసిముక్తులై
నైజములైనసచ్ఛ్రుతుల ♦ నమ్మికమీరినభక్తినెంచుచున్
భూజనతుల్యవరనలఁ ♦ బొందుచు[illegible]
[illegible]చినాఁడఁగానయిది ♦ [illegible]

ఐదగునట్టిభూతములు ♦ నందునగల్గుగుణంబులేను నా
యైదగునింద్రియంబులను ♦ నారయఁగల్గినసమస్తజీవులున్
మేదినిఁబెక్కుమూర్తులను ♦ మేకొనితాల్చి భవాబ్ధిమగ్నులై
మోదముతోడఁదుల్యగతి ♦ మోక్షముగాంతురు సర్వకామదా. 77

ఒక్కొకకాలమందుఁగల ♦ యుక్తములొక్కొకకాలమందునన్
నిక్కముధర్మములన్ విడచి ♦ నిర్మలభావుల నేఁచుచుందురే
చక్కనివారిఁగాంచెదవొ ♦ చాలవిచిత్రములాచరించుచున్
మక్కువపేర్మిదేహులను ♦ మార్చెదవశ్యము సర్వకామదా. 78

ఓహో భవద్విచిత్రనట ♦ నోజ్జ్వలలీలలె యీప్రపంచముల్
మోహలతావితానములు ♦ ముట్టినవేళలలేశమాత్రమున్
దేహముతాముగామనెడి ♦ తెల్వినెఱుంగక బంధువిత్తముల్
సాహసవృత్తిఁదొంగిలియు ♦ సాఁగుచునుందురు సర్వకామదా. 79

ప్రాపితమెంతజ్ఞానమది ♦ యయ్యుననైహికవాంఛమున్గుచుం
దాపసులల్లకన్పడుచు ♦ దారుణకృత్యములాచరింపుచున్
నీపదభక్తిఁబాసికడు ♦ నీచవిహారములంజరింపుచున్
రూపముతోడనిల్చుటకు ♦ రూఢిగరోసెద సర్వకామదా. 80

అందముగల్గుమూర్తులను ♦ నక్షులఁగాంచిననందుదోసమా
నందురుకొందఱజ్ఞులఖి ♦ లాత్మకమైనవిలాససంపదల్
పొందుగమూర్తిజాతములఁ ♦ బొందినపోల్కలవెల్లవ్రాయుచో
టందగులంబుగల్గనిజ ♦ డత్త్వముసుమ్మది సర్వకామదా. 81

దేహముపాంచభౌతికము ♦ దిక్కుసుపర్వసమాజమేగదా
దేహికినీశ్వరాజ్ఞఁగడుఁ ♦ దీఱనిసంసృతిపాటుగల్గెడిన్

భోగములేక యెయ్యెడలఁ ♦ బుట్టువుఁగాంచఁడెవండు నెంచినన్
యోగులు నానియోగులును ♦ యుక్తమనస్కులు కర్మయోగులున్
భోగము వద్దు వద్దనుచు ♦ బొంకుచు భోగములాశ్రయింతురా
నేగతి వీరినందఱిని ♦ నేర్పడఁ గాంచెదొ సర్వకామదా. 83

ఎవ్వరు సత్కులప్రభవు ♦ లెవ్వరు హీనకులప్రసూతులో
యివ్వసుధాస్థలిన్ నిజము ♦ నేర్పరుపంగఁ దరంబు గాదు నీ
కెవ్వరియందు సంప్రియము ♦ దెక్కడగుర్ మఱి నీవు నచ్చటం
దవ్వుల నేచరించెదవు ♦ ధర్మవిధిజ్ఞత సర్వకామదా. 84

రోమములెన్ని యొతలఁప ♦ గూఢిగవర్ణములన్ని తోఁచునో
నీమహిజాతులట్లు వెస ♦ నిర్ణయమేర్పడ జేయరాదుగా
యీమనుముఖ్యులార్యులిల ♦ నారసి నాలుగు వర్ణముల్ గుణో
ద్దామములు వల్కిరందు మిళి ♦ తంబులు పెక్కులు సర్వకామదా. 85

ఎయ్యవి జాతులేర్పఱచు ♦ మేర్పడ నాశ్రమవర్తసక్రియల్
ఎయ్యవి భూతధాత్రికిల ♦ కెవ్వఁడధీశ్వరుఁడాశ్రితాళికిన్
ఎయ్యది సర్వకామదయు ♦ నేర్పడఁ దెల్పుము తెల్పి భక్తులం
జయ్యనఁగావు మేర్పడఁగఁ ♦ జాగిలి మ్రొక్కెద సర్వకామదా. 86

దేవతలాలయంబులని ♦ దీనుల విత్తము దోఁచుకొంచు స
ద్భావవిదూరులై ధరఁగ్రొ ♦ సారహితాత్మకు లేఁచుచుండఁగా
భావభవారి యాహరుఁడు ♦ పద్మదళాక్షుఁడు భారతీప్రియుం
డేవిధి నూరకుండిరిసు ♦ రేంద్రుఁడెఱుంగఁడు సర్వకామదా. 87

కాంతకు నాథుఁడొక్కఁడని ♦ గా దెవచించును వేదరాశి యా
భ్రాంతి నిగాదె పూర్వయుగ ♦ భామినులెంచి పతివ్రతామణుల్
స్వాంతము రంజిల్లఁగఁ బతి [illegible]

ఈయుగమందుసంబ్రతిగృ ♦ హేశులకుంగృహవీథులందునం
బాయకవేచరించుటకుఁ ♦ బాల్పడఁజేసెవిధాతయేలకో
యేయుగమందునైననిఁక ♦ నేర్పడసౌఖ్యముగల్గనేర్చునా
యీయధవాంగనాజనుల ♦ కేర్పడఁదెల్పుము సర్వకామదా. 89

పాయకనిర్నిరోధనిర ♦ పాయసుఖాంబుధి నోలలాడుచున్
ధీయుతులౌమహాత్ములెదఁ ♦ దెల్లముగాగణియింపరేమియున్
ఈయధమాధమాంగనల ♦ నెక్కుడునిల్పితివౌరబ్రహ్మనీ
యాయువుమట్టమైనడువ ♦ సంచునుబల్కవె సర్వకామదా. 89

నీమహనీయసత్యతయు ♦ నీదుమహత్త్వమునీదురేఖయే
నేమనినిక్కవంబువచి ♦ యింపుఁగనేరుతునెంతవారలున్
నీమహితాన్వయక్రమము ♦ నిక్కమెఱింగినుతింపలేనిచో
నీమహిమానవాధముఁడ ♦ నేగతినేర్చెద సర్వకామదా. 91

దీనులపాలికల్పకము ♦ దీర్ఘగుణాంబుధి సర్వలోకసం
ధానవిచక్షణక్రమవి ♦ ధానసమర్ధయటంచు సత్కవుల్
వీనులకింపుమీఱస్తుతి ♦ వేడ్కనొనర్చుచు నిష్టకామ్యముల్
మానితమూర్తినీవొసఁగ ♦ మాన్యతఁజెందరె సర్వకామదా. 92

కానుకలిచ్చినీకరుణఁ ♦ గాంచెదసంచుఁబోలదేరికిన్
మానసవీథినీమహిమ ♦ మాదృశులెంచినుతింపనేరరా
నైననునుత్పలస్రజము ♦ నాదరమొప్పనొసంగినాఁడ నీ
వేనలికిన్ విభూషణము ♦ విశ్రుతభాషిణి సర్వకామదా, 93

దోసములెంచుచోటఁదమ ♦ దోసములెంచనిపాపచిత్తులన్
వీసమునంస్మరింపవువి ♦ వేకగుణాభరణంబవయ్యునీ
దాసులమస్మవారలను ♦ తప్పకగాచెదనేకభంగులన్

భూసురభూవరేంద్రనుత ♦ పూర్ణవిలాసినిసర్వలోక సం
వాసినిచారుహాసినియ ♦ వంధ్యవిహారిణిభద్రకారిణీ
దానజనాయినీయఖిల ♦ తాపసలోకశుభప్రదాయినీ
శ్వరిదేవతావరుల ♦ నిక్కమెఱుంగము సర్వకామదా. 95

పిటగంధపుష్పములు ♦ తుల్యవయోజనపోషకత్వముల్
సతతైకసేవయును ♦ నిర్మలతావకసత్కథేచ్ఛయున్
భాసురమూర్తినీవొసఁగి ♦ భద్రములిచ్చుచుసర్వకాలమున్
గాసులినన్నుఁబ్రోచుటది ♦ తప్పదునీకిఁకసర్వకామదా. 96

ధ్యానితగౌతమీతటస ♦ మంచితసత్పుటభేదసంబులం
నిరవొందుసంపదలఁ ♦ దాల్చిధరన్ మునిమండలాఖ్య మ
ద్దానినుదారవైభవులు ♦ దామెరవంశమహీపతుల్ తద్వద
ర్చానిరతప్రభావులయి ♦ రక్షణసేయరె సర్వకామదా. 97

సాధుజనావనైకవిల ♦ సమ్మతిభాస్కరశబ్దపూర్వగం
గాధరలక్ష్మరాయతిల ♦ కంబరయన్ మునిమండలాఖ్యపూ
ర్వాధిపులలోననొక్కప్రభు ♦ రత్నమునాకనురక్తితోడ సం
బోధనఁజేయనీశతక ♦ మున్ రచియించితి సర్వకామదా. 98

శశ్వదుదీర్ణభక్తివిల ♦ సన్మతితోనుతియించెదన్ నినున్
శాశ్వతభోగభాగ్యవిల ♦ సన్మునిమండలపూర్ణివాసధా
త్రీశ్వరనిత్యపూజనస ♦ మీహితదానరమావినోదిపో
మేశ్వరదేవదేవహృద ♦ యేశ్వరియీశ్వరి సర్వకామదా. 99

ధీరునిశంకరున్ గురును ♦ దీర్ఘగుణున్ భజియించునట్టి పా
లూరికులుండు రామకవి ♦ యుద్భవమొందితి శాంతనాఖ్యుఁడన్
హారిభవత్కృపారసస ♦ మంచితవాగ్వనితాసహాయతం
జేరిచినాఁడఁగాన్కయిది ♦ చేకొ...

శ్రీ మత్సర్వకామదా శతకము

13228